తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, నిమూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్లు ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 175 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 2 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

ఎన్నికల తర్వాత బీజేపీ సర్కారే..

రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

బీఆర్ఎస్, మజ్లిస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు

కరప్షన్.. కమీషన్ మాత్రమే ఆ పార్టీల పాలసీ

రైతు పథకాల పేరిట దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్

మహబూబ్‌నగర్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ

తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రైతులు, మహిళలు, యువత బీజేపీని ఆదరిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని బలపరిచారని తెలిపారు. మోదీపై నమ్మకమే ఇందుకు కారణమన్నారు. మోదీ గ్యారెంటీ ఇస్తే చేసి చూపిస్తారన్నది వారి నమ్మకమని, తెలంగాణకు తాను గ్యారెంటీ అని పేర్కొన్నారు. ప్రజల ఉత్సాహం, ఉత్తేజం చూస్తుంటే.. రాష్ట్రంలో మార్పు తథ్యమనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

మహబూబ్‌నగర్, అక్టోబరు 1 (తీన్మార్ న్యూస్) : అవినీతి ప్రభుత్వం కాకుండా.. నిజాయితీ కలిగిన సర్కారు కావాలని, మోసపూరిత వాగ్దానాలు కాకుండా.. చెప్పింది చేసే ప్రభుత్వం కావాలని, అందుకు బీజేపీయే రావాలనే నిర్ణయానికి తెలంగాణ ప్రజలు వచ్చారని అన్నారు. ఎన్నికల తర్వాత వారు కోరుకుంటున్న (బీజేపీ) సర్కారు ఏర్పాటవుతుందని చెప్పారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లో బీజేపీ నిర్వహించిన ప్రజాగర్జన బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం బీజేపీ కట్టుబడి ఉందన్నారు. 2014 వరకు తెలంగాణలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉంటే.. గడచిన 9 ఏళ్లలోనే తమ ప్రభుత్వం 2,500 కి.మీ. నిర్మించిందని తెలిపారు. ప్రతి చిన్న నగరం, గ్రామం నుంచి పట్టణం వరకు రహదారులు ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా

మిగతా 2 లో

స్టేషన్ ఘనపూర్ టికెట్ నాదేనని ముందే తెలుసు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

2లో

సమ్మక్క సారక్క పేరుతో గిరిజన వర్సిటీ ఏర్పాటుకానుంది

బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

2లో

టీఎస్‌పీఎస్సీని ఎందుకు రద్దు చేయలేదు

సీఎం కేసీఆర్ ను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1లో చోటుచేసుకున్న పొరపాట్లు వల్ల మళ్లీ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. టీఎస్పీఎస్సీ తప్పిదాల వల్లే గ్రూప్-1 పరీక్షలను మళ్లీ నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించడం చేతకాని ప్రభుత్వం అధికారంలోకి ఉందని విమర్శలు కురిపిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్టీపీతో పాటు మిగతా పార్టీలన్నీ బీఆర్ఎస్ సర్కార్ను తప్పుబడుతున్నాయి. టీఎస్పీఎస్సీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శలు కురిపిస్తున్నారు. ఆదివారం టీఎస్పీఎస్సీ ప్రక్షాళనపై సోమాజిగూడలోని ప్రెస్క్లబ్లో నిరుద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. పరీక్షలు కూడా నిర్వహించడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. రాజకీయ పునరావాస కేంద్రంగా టీఎస్పీఎస్సీ మారిపోయిందని, రాజకీయాల్లో పదవులు ఇవ్వలేనివారికి టీఎస్పీఎస్సీ సభ్యులుగా అవకాశం

మిగతా 2 లో

టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీకి ప్రధాన కారకులు కేసీఆర్, కేటీఆర్

టీఎస్పీఎస్సీ బోర్డును తక్షణమే రద్దు చేయాలి

తొలి గ్రూప్ - | ప్రిలిమ్స్ మెరిట్ జాబితా కేటీఆర్ చేతికి ఎలా చిక్కింది?

ఆరోపించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

2లో

నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడానికి కేటీఆర్ ఎవరు..?

తెలంగాణ ఎవరి జాగీరూ కాదంటూ వాఖ్యలు చంద్రబాబు అరెస్టుపై స్పందించిన తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

2లో

రాష్ట్ర పుడ్‌కమీషన్ చైర్మన్‌గా గోలి శ్రీనివాసరెడ్డి

ఫుడ్ కమిషన్ కార్యాలయంలో పదవీప్రమాణ స్వీకారం పూర్తి

2

బతుకమ్మ, దసరాకు ప్రత్యేక బస్సులను నడపాలని టిఎస్ఆర్టిసీ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పెద్ద పండుగ దసరా, బతుకమ్మ సందర్భంగా ప్రయాణికులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త ప్రకటించింది. బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారి సౌకర్యార్థం 5265 ప్రత్యేక బస్సులను నడపాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగకు ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చేందుకు టీఎస్ ఆర్టీసీ ఏర్పాట్లు

మిగతా 2 లో

రూ. 300 కోట్ల విలువచ్చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

శ్రీనగర్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): జమ్మూకాశ్మీర్‌లో రూ. 300 కోట్ల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాంబన్ జిల్లాలో ఓ వాహనంలో తరలిస్తున్న 30 కిలోల కొకైన్‌ను పట్టుకున్నట్లు సీనియర్ పోలీస్ అధికారి ఆదివారం తెలిపారు. అతిపెద్ద డ్రగ్స్ రవాణాలో ఒకదానిని రికవరీ చేయడంతో పాటు ఇద్దరు పంజాబ్ వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జమ్మూ జోన్ ఎడిజిపి ముకేశ్ సింగ్

మిగతా 2 లో

ఆసియా క్రీడల్లో మరో 2 స్వర్ణాలను కైవసం చేసుకున్న భారత్

తీన్మార్ వెబ్ డెస్క్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): ఆసియా క్రీడల్లో భారత్ మరో 2 స్వర్ణాలను కైవసం చేసుకుంది. 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్, షాట్‌పుట్ విభాగాల్లో బంగారు పతకాలు వచ్చాయి. స్టీపుల్‌ఛేజ్ 3000 మీటర్ల రేసులో అవినాశ్ సాబ్లే విజయం సాధించాడు. ఇక షాట్‌పుట్‌లో భారత 'బాహుబలి'

మిగతా 2 లో

ఎన్నికల తర్వాత బీజేపీ సర్కారే..

మొదటి పేజీ తరువాయి

రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు.

అవి రెండూ కుటుంబ పార్టీలు..

బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు అని ప్రధాని మోదీ ఆరోపించారు. కరప్షన్, కమీషన్ వాటి పాలసీ అని అన్నారు. తెలంగాణలో అధికార పార్టీ స్టీరింగ్ మరొకరి చేతిలో ఉందని చెప్పారు. సర్కారును ఎవరు నడుపుతున్నారో అందరికీ తెలుసునంటూ ఎంఐఎం అధినేత ఒవైసీపై మోదీ పరోక్ష విమర్శలు చేశారు. రెండు కుటుంబ పార్టీలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని, కరప్షన్, కమీషనే వాటి సిద్ధాంతమని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కుటుంబ వ్యవస్థగా మార్చివేశాయని, కుటుంబం కోసం పనిచేయడమే వాటి లక్ష్యమని ఆరోపించారు. పార్టీలను ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా మార్చివేశాయని, ఆ కంపెనీలకు అధ్యక్షుడు, సీఈవో, జనరల్ మేనేజర్ అందరూ కుటుంబ సభ్యులే ఉంటారని అన్నారు బీజేపీ మాత్రం సామాన్యుడి గురించి ఆలోచిస్తుందన్నారు.

రైతు పథకాల పేరిట బీఆర్ఎస్ దోపిడీ..

రైతు పథకాల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు. ప్రాజెక్టుల పేరిట ఆర్భాటం చేసినా రైతులకు నీరందడం లేదని, రుణమాఫీ హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. దీంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. 2014 వరకు తెలంగాణ రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మద్దతు ధర కింద రూ.3,400 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, కానీ.. తాము ఒక్క సంవత్సరంలోనే ఈ మొత్తానికి 8 రెట్లు (రూ.27 వేల కోట్లు) వెచ్చించామని తెలిపారు. రైతుల కోసం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించామన్నారు. పీఎం కిసాన్ యోజన కింద రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. తెలంగాణ హస్తకళలకు, నైపుణ్యాలకు నిలయమని, ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని అన్నారు.

పసుపుబోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు..

తెలంగాణలో పసుపు రైతుల అవసరాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తోందని ప్రధాని మోదీ ప్రకటించారు. ఎగుమతులకు అనువైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఇక ములుగు జిల్లాలో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని ప్రకటించారు. ఇందుకోసం రూ.900 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఆదివాసీల ఆరాధ్య దైవాల్కైన సమ్మక్క-సారక్క పేరిట ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీకి భూమి ఇవ్వడానికి ఐదేళ్లుగా జాప్యం చేస్తోందని, ఆదివాసీల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని 'యూనివర్శిటీ ఆఫ్ ఎమినెన్స్'గా తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించారు. దేశంలో 2014లో గ్యాస్ కనెక్షన్లు 14 కోట్లు మాత్రమే ఉండేవని, ఇప్పుడు 32కోట్లకుపైగా ఉన్నాయని తెలిపారు. గ్యాస్ పంపిణీ వ్యవస్థను విస్తరించాలని కేంద్రం నిర్ణయించిందని వెల్లడించారు. తాను ఇక్కడికి వచ్చే ముందు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నానని, దేశ ప్రజలంతా ఒక గంట సమయం ఇందుకు కేటాయించాల్సిందిగా కోరానని తెలిపారు.

వీరవనితలు ఏలిన గడ్డ..

రాణి రుద్రమ వంటి వీర వనితలు ఏలిన గడ్డ తెలంగాణ అని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్లతో ఇప్పుడు పార్లమెంటులోనే కాకుండా.. అసెంబ్లీల్లో కూడా మహిళల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. మహిళలు మోదీని బలపరిచారని, మోదీ వారికి సాధికారత కల్పించారని తెలిపారు. వారి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, వ్యక్తిగత మరుగుదొడ్లు, ముద్ర యోజన, పీఎం ఆవాస్ యోజన, గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.

టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీకి ప్రధాన కారకులు కేసీఆర్, కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ లు ఇద్దరూ ప్రధాన కారకులని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని కోరుతూ ఆదివారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసిఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసి,వేల కోట్లకు అమ్ముకొని 35 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు.టీఎస్పీఎస్సీ చైర్మన్, బోర్డు సభ్యులకు ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న బోర్డు నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని డిమాండ్ చేశారు. గత అక్టోబర్ లో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ మెరిట్ జాబితా మంత్రి కేటీఆర్ చేతికి ఎలా వచ్చిందో నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ తక్షణమే మంత్రివర్గ తీర్మానం చేసి చైర్మన్, సభ్యులపై గవర్నర్, రాష్ట్రపతి కార్యాలయానికి పంపాలని డిమాండ్ చేశారు.16 పేపర్ల లీకేజీలో దర్యాప్తు జరుపుతున్న సిట్ నివేదిక వివరాలు ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఏ విద్యార్థుల ప్రాణ త్యాగాల వల్ల తెలంగాణ వచ్చిందో అదే విద్యార్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దు కోసం రోడ్లెక్కి ఉద్యమాలు చెయ్యాల్సిరావడం దురదృష్టకరమన్నారు.పదో లక్షల నుంచి కోటి రూపాయలకు బ్లాక్ మార్కెట్లో పేపర్లు అమ్ముకున్న దొంగలకు ముఖ్యమంత్రి వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన టిఎస్పీఎస్సీ చైర్మన్ ఒక గంట కూడా కుర్చీలో కుర్చీలో కోసునే అఅవకాశం లేదని డిమాండ్ చేశారు. రెండో సారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో 258 ఓఎంఆర్ షీట్లు అదనంగా ఎలా వచ్చాయని చైర్మన్ కు ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ రద్దు అయితే తప్ప,నిరుద్యోగులకు న్యాయం జరగదని అన్నారు. తక్షణమే కొత్త బోర్డు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడానికి కేటీఆర్ ఎవరు..?

హైదరాబాద్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మరోసారి స్పందించారు. వికారాబాద్ జిల్లా పరిగిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజలకు సేవలందించే మహానేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్ సభలకు లక్షలాది మంది ప్రజలు తరలివస్తుంటే ఓర్వలేక వైకాపా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని దుయ్యబట్టారు. ఆకాశంపై ఉమ్మేస్తే అది మన ముఖంపైనే పడుతుందనే విషయాన్ని ఏపీ పాలకులు గుర్తించి పాలన చేయాలన్నారు. మరికొన్ని రోజుల్లో అవినీతి మచ్చ లేకుండా చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో నిరసనలు చేస్తుంటే అడ్డుకోవడానికి కేటీఆర్ ఎవరని జ్ఞానేశ్వర్ ప్రశ్నించారు. తెలంగాణ ఎవరి జాగీరూ కాదన్నారు. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుంది. రేపు మహారాష్ట్రలో సీఎం కేసీఆర్ని అడ్డుకుంటే తెలంగాణలో మీరు నిరసనలు చేయరా.. రేపు మహారాష్ట్రలో కేసీఆర్ను ఎవరైనా అడ్డుకుంటే మొదట స్పందించేది జ్ఞానేశ్వరే. నాయకులు మంచి చెడు గుర్తించి మెలగాలి అని సూచించారు.

స్టేషన్ ఘనపూర్ టికెట్ నాదేనని ముందే తెలుసు

జనగామ, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి తాటికొండ రాజయ్యతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పోటీ పడి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ టికెట్ సొంతం చేసుకున్నారు. అయితే నాలుగు నెలల కిందటే ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీ చేయవలసి వస్తుందని తనతో చెప్పారని కడియం శ్రీహరి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. దాంతో అధిష్టానం ముందుగానే రాజయ్యను సైడ్ చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. తాను చాలా కాలం తరువాత ఎన్నికల బరిలోకి దిగానని, ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను చాలా కాలం తరువాత ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, తను గెలిపించాలని ప్రజలకు రిక్వెస్ట్ చేశారు. పార్టీ కేడర్ పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, వారు మాట్లాడిన దాని కంటే ఎక్కువగా కృషి చేస్తారన్నారు. బీఆర్ఎస్ విజయం కోసం వీరంతా తమ వంతు పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు ఎడమోహం పెడమొహంగా ఉన్నవారు పార్టీ అధిష్టానం ఆదేశాలతో కలిసి పోయారని తెలిపారు. ఇంకా ఒకరిద్దరూ అలాగే ఉంటే త్వరలోనే వారు కూడా బీఆర్ఎస్ విజయం కోసం తమతో కలిసిపోతాయరి ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రకటించే పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, పౌష్టికాహారం, విద్య, ఆరోగ్యం లాంటి ఎన్నో సూచికలలో దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. పంజాబ్, హరియాణా, మహారాష్ట్రలలో ఎక్కువగా వరి ధాన్యం పండేది.. కానీ కేసీఆర్ పాలనతో ఈరోజు తెలంగాణ ఆ రాష్ట్రాలను అధిగమించి దూసుకెళ్తుందన్నారు. తెలంగాణ 65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి లేని వరి ధాన్యం ఇప్పుడు 3 లక్షలకు చేరిందంటే ఇది కేసీఆర్ పాలనకు నిదర్శనం అన్నారు. పని చేతకాని వాళ్లు లేనిపోని విమర్శలు చేస్తుంటారని, వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. తనకు బీఆర్ఎస్ టికెట్ దక్కడంతో ప్రజల నుంచి సానుకూల వాతావరణం కనిపించిందన్నారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందు అభ్యర్థులను ప్రకటించడం సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయమన్నారు.

ఆయన ప్రధానా? అదానా?..

మాది జైకిసాన్.. మీది నైకిసాన్!

మా పార్టీ స్టీరింగ్ కేసీఆర్ చేతుల్లో ఉంది

బీజేపీ స్టీరింగే అదానీ చేతుల్లోకి పోయింది

మోదీకి కొంచెమైనా ఇంగితజ్ఞానం ఉందా?

నీ గుజరాత్ బుద్ధి మాకు నేర్పకు

ప్రధాని మోదీపై నిప్పులు చెరిగిన కేటీఆర్

కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని, బీఆర్ఎస్ ఎంపీల పాత్రే కీలకమని వ్యాఖ్య

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మంచిర్యాల అక్టోబరు 1 (తీన్మార్ న్యూస్): నమో అంటే నమ్మించి మోసం చేయడమని, అదే నరేంద్రమోదీ విధానమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు ఆరోపించారు. న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించిన రైతుల రక్తం కళ్ల జూసిన మోదీ.. అదానీకి మాత్రం రూ.14.5 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని, ఇదంతా చూస్తుంటే ఆయన ప్రధానా అదానా అనే ప్రశ్న తలెత్తుతోందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ స్టీరింగ్ కేసీఆర్ చేతుల్లోపదిలంగా ఉందని, బీజేపీ స్టీరింగే అదానీ చేతుల్లోకి పోయిందన్నారు. తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేయకపోవటం వల్లే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారన్న మోదీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, 'మీకు ఏమైనా ఇంగితజ్ఞానం ఉంటే, మీరు ప్రధానమంత్రే అయితే తక్షణం ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి' అని డిమాండ్ చేశారు. పాలమూరు పర్యటన సందర్భంగా బీఆర్ఎసపై, కేసీఆర్పై ప్రధాని మోదీ చేసిన విమర్శల మీద కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం కేటీఆర్ పర్యటించి బహిరంగసభల్లో మాట్లాడారు. ఎక్స్ (ట్విటర్) వేదికగా కూడా స్పందించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

'నమో అంటే నమ్మించి మోసం చేయటం. దీని గురించి తెలంగాణ ప్రజలకు తెలుసు. మోదీ ఎన్ని చెప్పినా జనం నమ్మరు. ఈ రాష్ట్రంలో బీజేపీకి నూకలు చెల్లాయి. రాష్ట్రానికి మోదీ వచ్చినప్పుడల్లా మాది కుటుంబ పాలన అని అంటడు. బరాబర్ మాది కుటుంబ పాలనే. రాష్ట్రంలో ఉన్న 4 కోట్ల మంది ప్రజలు కేసీఆర్ కుటుంబసభ్యులే. 13 లక్షల మంది ఆడబిడ్డలకు తలా రూ.లక్షా 16 వేలు ఇచ్చి పెళ్లిళ్లు చేసిన మేనమామ. 46 లక్షల మంది తల్లులకు ఆసరా పింఛన్ ఇస్తున్న పెద్ద కొడుకు. 70 లక్షల మంది రైతులకు రూ.78 వేల కోట్ల రైతుబంధు ఇచ్చిన సోదరుడు, పెద్దన్న కేసీఆర్. ప్రాజెక్టుల వల్ల చుక్కనీరు రాలేదనడం మీ అవివేకానికి నిదర్శనం. తెలంగాణలో సాగునీటి విప్లవం సాగుతోంది. నిన్న కాళేశ్వరం, నేడు పాలమూరు ప్రాజెక్టు.. ప్రపంచ సాగునీటి చరిత్రలోనే మానవ నిర్మిత అద్భుతాలు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయకపోవడం వల్లనే అనేక మంది రైతులు తెలంగాణలో చనిపోతున్నారని వ్యాఖ్యానించిన ప్రధానిని అడుగుతున్నా. మీకు ఇంగితజ్ఞానం ఉంటే.. మీరు ప్రధానమంత్రే అయితే వెంటనే మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. కరోనా వచ్చినా వ్యవసాయానికి, రైతులకు రూ.37 వేల కోట్ల రుణ మాఫీ, 70 లక్షల మంది రైతులకు రూ.78 వేల కోట్ల రైతుబంధు ఇచ్చిన ఒకే ఒక్క సీఎం కేసీఆర్. మీ కార్పొరేట్ దోస్తులకు రూ.14.5 లక్షల కోట్ల రుణాలను రద్దుచేసి నైకిసాన్ సర్కారుగా నిలిచింది మీ ప్రభుత్వం.

సింగరేణిపై మోదీ అబద్ధాలు

గత ఏడాది రామగుండం వచ్చిన మోదీ సింగరేణిని ప్రైవేటీకరించమని చెప్పి వెళ్లారు. నెల రోజుల తర్వాత నాలుగు సింగరేణి గనులకు వేలం నిర్వహించారు.

అమరావతికి తట్టెడు మట్టి, లొట్టెడు నీళ్లు

గతంలో ఆంధ్రప్రదేశ్కు వెళ్లిన ప్రధాని మోదీ ఆ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి తట్టెడు మట్టి, లొట్టెడు నీళ్లు ఇచ్చి చేతులు దులుపుకున్నాడని, తెలంగాణకు కూడా ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలోని మోదీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, లోక్సభ ఎన్నికల అనంతరం దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలతో వస్తున్న ఆ పార్టీ నాయకులు ఆరు దశాబ్దాలలో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.

టీఎస్పీఎస్సీని ఎందుకు రద్దు చేయలేదు

మొదటి పేజీ తరువాయి

కల్పిస్తున్నారని ఆరోపించారు. గుమస్తా స్థాయి లేనివారి ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తే తప్పులే జరుగుతాయని విమర్శించారు. ఈ నిర్లక్ష్యానికి ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్లే కారణమని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలు, గ్రూప్-1 పరీక్షపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కేసీఆర్ ఎందుకు సమీక్ష చేయడం లేదని రేవంత్ ప్రశ్నించారు. ప్రభుత్వం తీరు వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కేసీఆర్ అసలు పట్టించుకోవడం లేదని, కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తే అన్ని సమస్యలు తీరుతాయన్నారు. నిరుద్యోగుల పోరాటానికి కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. గ్రూప్-1 మళ్లీ నిర్వహించడం వల్ల ఎన్నో ఏళ్లుగా కష్టపడి ప్రిపేర్ అయిన అభ్యర్థుల శ్రమ వృథా అయిందన్నారు. నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తూ ఉంటుందని, న్యాయం జరిగే వరకు వదిలిపెట్టబోమని రేవంత్ తెలిపారు. పేపర్ లీకేజీలు బయటపడిన సమయంలోనే టీఎస్పీఎస్సీని రద్దు చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని, ప్రభుత్వ ఆలసత్వం వల్లనే అభ్యర్థులు నష్టపోతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని, దీని వల్ల ప్రభుత్వంపై నిరుద్యోగులకు నమ్మకం పోయిందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీని రద్దు చేయాలని నిరుద్యోగులు, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి డిమాండ్ చేస్తున్నారని, ఇలాంటి పరిస్తితి రావడం దురదృష్టకరమన్నారు. తక్షణమే టీఎస్పీఎస్సీని రద్దు చేసిన కొత్త బోర్డును ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీల వెనుక కేసీఆర్, కేటీఆర్ ఉన్నారని, వారి కనుసన్నల్లోనే జరిగిందన్నారు. ఇద్దరూ కలిసి వేల కోట్లకు పేపర్లను అమ్ముకుని 35 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారన్నారు. రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో 258 ఓఎంఆర్ షీట్లు ఎలా వచ్చాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

రాష్ట్ర ఫుడ్కమీషన్ చైర్మన్గా గోలి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఫుడ్కమీషన్ చైర్మన్గా గోలి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆదివారం ఫుడ్ కమిషన్ కార్యాలయంలో పదవీప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు గోలికి బాధ్యతలు అప్పగించారు. తనకు పదవి అప్పగించిన ముఖ్యమంత్రి కెసిఆర్కు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా గోలి పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

బతుకమ్మ, దసరాకు ప్రత్యేక బస్సులను నడపాలని టిఎస్ఆర్టిసీ నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

చేస్తోంది. ఇందులో భాగంగా అక్టోబర్ 13 నుంచి 25వ తేది వరకు పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని %యూ=జ% కల్పించింది. అక్టోబర్ 22న సద్దుల బతుకమ్మ, 23న మహార్ణవమి, 24 దసరాకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఆయా రోజుల్లో అవసరాన్ని బట్టి మరిన్నీ ప్రత్యేక బస్సులను నడపాలని భావిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ప్రత్యేక బస్సులు నడుస్తాయని ట్వీట్ చేశారు. హైదరాబాద్ లో ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్ తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్ బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను టీఎస్ ఆర్టీసీ నడపనుంది. పండుగ రోజుల్లో ఎంజీబీఎస్- ఉప్పల్, ఎంజీబీఎస్-జేబీఎస్, ఎంజీబీఎస్- ఎల్బీనగర్ మార్గాల్లో ప్రతి 10 నిమిషాలకో సిటీ బస్సును అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. ఈ ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ %ట్జీజూ:7/ంతీఎశీఅశ్రీఱఅవ.ఱఅ%లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

రూ. 300 కోట్ల విలువచ్చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. అరెస్టయిన స్మగ్లర్లు జలంధర్కు చెందిన సరబ్జీత్ సింగ్, ఫగ్వారాకు చెందిన హనీ బస్రాగా గుర్తించినట్లు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిలోని బనిహాల్ వద్ద శనివారం రాత్రి 10.30గంటల సమయంలో ఓ వాహనాన్ని అడ్డుకున్నారు. తనిఖీ చేయగా.. అందులో భారీగా డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించారు. ఇది చాలా హైగ్రేడ్ కొకైన్ అని, దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.300 కోట్లు ఉంటుందని తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆసియా క్రీడల్లో మరో 2 స్వర్ణాలను కైవసం చేసుకున్న భారత్

మొదటి పేజీ తరువాయి

తేజిందర్పాల్ సింగ్ తూర్ స్వర్ణం నెగ్గాడు. అందరికంటే ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలిచాడు. అంతకుముందు హైదరాబాదీ బాక్సర్ నిఖత్ జరీన్ 50కేజీల విభాగంలో కాంస్యంతో సరిపెట్టుకుంది.మరోవైపు పురుషుల 50 మీటర్ల ట్రాప్ ఈవెంట్లో భారత్ కాంస్యం నెగ్గింది. అలాగే మహిళల 1500 మీ. ఫైనల్లో హర్మిలన్ రజతంతో మెరిసింది. పురుషుల 1500 మీ. ఫైనల్లో అజరు రజతం, జిన్సన్ జాన్సన్ కాంస్యంతో సత్తా చాటారు. ఇప్పటివరకూ మొత్తం 48 పతకాల (స్వర్ణం 13, రజతం 18, కాంస్యం 17)తో ఆసియా క్రీడల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

సమ్మక్క, సారక్క పేరుతో గిరిజన వర్సిటీ ఏర్పాటుకానుంది

మహబూబ్నగర్, అక్టోబర్ 01 (తీన్మార్ న్యూస్): పసుపు బోర్డు ప్రకటించిన ప్రధాని మోదీకి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు కేంద్రం ఏం ఇవ్వలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని వస్తే సీఎం కేసీఆర్ ప్రధానిని కూడా కలవటం లేదు. సీఎం కేసీఆర్ వైఖరితో తెలంగాణ నష్టపోతోంది. తెలంగాణ చరిత్రలో ఇది మర్చిపోలేని రోజు. సమ్మక్క, సారక్క దేవతలను కోట్లాది ప్రజలు పూజిస్తారు. సమ్మక్క, సారక్క పేరుతో గిరిజన వర్సిటీ ఏర్పాటుకానుంది అని కిషన్రెడ్డి పేర్కొన్నారు.